సీమవార్త
రాయల సీమ
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
సోమవారం 7 సెప్టెంబర్ 2026

## ఎలక్షన్ ఏదైనా... పోటీకి నేను సై..!!





"కోడ్" కూయక ముందే....వేడెక్కుతున్న తా"డి"పత్రి పాలిటిక్స్..!!

మున్సిపల్ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పోటీ - పెద్దారెడ్డి సవాల్

చెరో 10 కోట్లు కట్టి నిజాయితీగా పోటీ చేద్దాం - జేసీ కౌంటర్

పెద్దారెడ్డి సవాల్ - జేసీ ప్రతి సవాల్ తో హోరెత్తుతున్న మాటల యుద్ధం

## కూటమి...శిలాఫలకాలపై

# సైలెంట్ కుట్ర..!!

మంత్రి సవితమ్మ శిలాఫలకాల ధ్వంసం.

ధ్వంసం వెనక ఉన్న అదృశ్య శక్తులెవరు.

స్థానిక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ధ్వంస రాజకీయం సరైనవేనా.

ఎముకల గుట్టపల్లి క్రాస్ వద్ద శిలాఫలకం పూర్తిగా ధ్వంసం.

ఎర్రయ్య గారి పల్లి వద్ద మంత్రి సవితమ్మ ఫోటోతో పాటు ...

మోడీ చంద్రబాబు పవన్ ఫోటోలు సైతం ధ్వంసం.








**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త**

కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామంటూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు నిధుల కేటాయింపు ను కనపరిచే విధంగా శిలాఫలకాలు ఏర్పాటు చేసి అధికారికంగా ప్రారంభించే ఆనవాయితీ కొనసాగుతోంది. అయితే శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎముకల గుట్టపల్లి క్రాస్ వద్ద ఇటీవల మంత్రి సవితమ్మ లో చేతుల మీదుగా ప్రారంభించిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేసిన సంఘటన వెలుగు చూసింది. అయితే శిలాఫలకాన్ని ఒక వైపుకు దొబ్బేసిన తర్వాత పడిపోయిన శిలాఫలకాన్ని - మిగతా3లో

## నిండు నూరేళ్లు చల్లగా ఉండు...

# పల్లె కిషోర్‌కు ఆత్మీయ దీవెనలు..!!

"పల్లె" ఇంట... పల్లె కిషోర్ "పల్లె" దీవెనలు..!!

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ఘనంగా పల్లె కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మామ కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి దంపతులు





**అనంతపురం: సెప్టెంబర్ 06 సీమ వార్త**

పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పల్లె కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, వారి కుమారుడు పల్లె వియాన్, కుమార్తె వన్స్, మామ కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, అత్త సౌభాగ్యరాణి తదితర కుటుంబ సభ్యులు పల్లె కిషోర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పల్లె కిషోర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.అదేవిధంగా పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఏవో అనురాగ్, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు ,మన్మధేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఏ పీఆర్వో సంతోష్ రెడ్డి ,బాలాజీ డిగ్రీ కళాశాల ఏవో వెంకటరమణ , లోకేష్ , వసుంధర ఉద్యోగులు, సిబ్బంది, నియోజకవర్గ నాయకులు సామకోటి ఆదినారాయణ,రాజా ,వెంకటేష్ ,నాయుడు ,టీడీపీ నాయకులు ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పల్లె కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నాన్న ఆశయాలే నాకు స్ఫూర్తి..!!

.....తాడేపల్లిలో ఘనంగా ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి వేడుకలు

....తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన... మంత్రి సవిత

.....పెనుకొండలో ఘన నివాళులు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పండ్ల పంపిణీ

**పుట్టపర్తి డెస్క్ సెప్టెంబర్ 6 సీమ వార్త**





మాజీ మంత్రి, స్వర్గీయ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి వేడుకలను తాడేపల్లిలోని తన కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రి ఎస్. రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన తండ్రి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజలకు అండగా నిలవాలని, కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలని తన తండ్రి తనకు నేర్పించారని చెప్పారు.తన తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. ఎస్. రామచంద్రారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.



**పెనుకొండలో ఘన నివాళులు**

ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని రాంపురం వద్ద ఉన్న ఎస్. రామచంద్రారెడ్డి ఘాట్ వద్ద టీడీపీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రజాసేవలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎస్. రామచంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ధర్మవరంలో మంత్రి పర్యటన.

**మెగా జాబ్ మేళా, యోగా సెంటర్ ప్రారంభం.**

**ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొననున్న మంత్రి సత్యన్న.**

**ధర్మవరం, సెప్టెంబర్ 06 సీమ వార్త :** సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా, సంస్కృతి సేవా సమితి సహకారంతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని సి ఎన్ బి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాలో మాజీ డీఆర్డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డితో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ధర్మవరం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం, వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందేలా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొంది. అదే విధంగా సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం ఉదయం 9:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌పై నూతనంగా ఏర్పాటు చేసిన యోగా సెంటర్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ యోగా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ప్రస్తుత జీవనశైలిలో యోగా, వ్యాయామం, ఆరోగ్యకరమైన అలవాట్లకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యోగా కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడవచ్చని పేర్కొంది. అదే రోజు ఉదయం 10:00 గంటలకు ధర్మవరం రూరల్ మండలంలోని గొట్లూరు గ్రామంలో నిర్వహించనున్న ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఓబీసీ వర్గాల సంక్షేమం, వారికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సామాజిక, ఆర్థిక



అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. రెండు రోజుల ధర్మవరం పర్యటనలో భాగంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీకృష్ణుడి సన్నిధిలో ఆధ్యాత్మిక సందడి



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త** కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన వేడుకల్లో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది - జి. శ్రీనివాసులు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 06 సీమవార్త :** రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అని రాష్ట్ర అవార్డు గ్రహీత గట్టుపర్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయుల జాబితాను ఇటీవలే ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న గట్టుపర్తి శ్రీనివాసులు కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. దీంతో సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విజయవాడలోని ఏవన్ కన్వెన్షన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా పురస్కార పత్రముతో పాటు బంగారు పతకము 20వేల రూపాయల విలువచేసే చెక్కును వారి చేతులమీదుగా అందుకున్నారు. తాను పూర్తిగా పేదరికంలో జన్మించానని, నా తల్లి చిన్న వయసులోనే మృతి చెందిందని, 2021లో అధ్యాపకునిగా రాయదుర్గం కు ఉద్యోగం వచ్చిన నెలకే మా నాన్న కూడా మృతి చెందడం జరిగిందని తెలిపారు. తదుపరి అకుంఠిత దీక్షతో విద్యార్థులకు నా వంతుగా విద్యను బోధిస్తూ బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు తాను రాయదుర్గం అనంతపురంలో అధ్యాపకునిగా పనిచేస్తూ 2021 అక్టోబర్ నెలలో ధర్మవరం కళాశాలలో అధ్యాపకునిగా చేరడం జరిగిందని తెలిపారు. 2023లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులమీదుగా తాను అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఏది ఏమైనా నాకు ప్రభుత్వం ద్వారా ఉత్తమ అవార్డు రావడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింతగా ఉత్తమ బోధన చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి అవార్డు రావడం పట్ల ప్రిన్సిపాల్ ప్రశాంతి, అధ్యాపక, బోధ నేతర బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దిపేట గ్రామ సమీపంలో ప్రమాదవశాతం మరణించిన వ్యక్తి



**యాడికి సెప్టెంబర్ 06 ( సీమ వార్త )**యాడికి మండలం పెద్ద పేట గ్రామం సమీపంలోని కోళ్ల ఫారం దగ్గర ఉన్న కల్వర్టు వద్ద ఉదయం 7 గంటల సమయంలో ఒక పురుషుడి మరణించడం జరిగినది ప్రమాదవశాత్తు జరిగిన ఈ మరణా విషయము తెలుసుకున్న భార్య పిల్లలు ఉటా ఉట్టిన మృతుడి దగ్గరికి చేరుకొని ప్రలాపించారు మరణించిన విషయాంపై యాడికి పోలీస్ స్టేషన్లో భార్య పి. లక్ష్మి దేవి ఆమె పిల్లలు ఫిర్యాదు చేశారు మృతుడు పోషన్నగారి పెద్ద కుల్లాయప్ప వయస్సు 45 సంవత్సరాలు తండ్రి పి చిన్న లక్ష్మన్న, తన నివాసం సమీపంలో ఉన్న కల్వర్టు పైన రాత్రి కూర్చుని నిద్రపోతున్న స్థితిలో ఉండగా, ప్రమాదవశాత్తు కల్వర్టు పై నుండి కింద నేలపై పరచబడి ఉన్న రాళ్లపై బోర్లా ముఖం కిందకు పడిపోయి ముఖంపై తీవ్ర గాయం కలిగి మరణించినాడు మృతుని కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బడిని పోస్టుమార్టం నిమిత్తమై పంపించడం జరిగినది

## ఘనంగా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ కుమారుడి వివాహం

**- ఆశీర్వదించిన అల్లా రఖా ట్రస్ట్ చైర్మన్ అయూబ్ భాషా**



**తాడిపత్రి, సెప్టెంబర్ 6 సీమ వార్త :** తాడిపత్రి పట్టణ సమీపంలోని భోజయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వేడుక ఘనంగా జరిగింది. ఫిల్టర్ బీడీ వక్ఫ్ బోర్డ్ ప్రెసిడెంట్ అయూబ్ కుమారుడి వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభ వేడుకకు అల్లా రఖా ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు కె. అయూబ్ భాషా విచ్చేసి నూతన వధూవరులను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖ, సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అయూబ్ భాషా రాకతో ఫంక్షన్ హాల్ లో సందడి నెలకొనగా, బంధుమిత్రులు ఆయనను ఆప్యాయంగా పలకరించారు. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమన్వయ కర్తగా చిలకం మధుసూదన్ రెడ్డి.

**హిందూపురం, కర్నూల్ పార్లమెంట్ లకు ఎంపిక.**



**ధర్మవరం సెప్టెంబర్ 06, సీమ వార్త;** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని హిందూపురం మరియు కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా పార్టీ తరఫున నియమించింది. వారితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, సమన్వయం కోసం మరో 20 మంది సభ్యులతో కూడిన కోఆర్డినేషన్ టీమ్‌ను పార్టీ ఏర్పాటు చేసింది. ఈ బృందం ఆయా పార్లమెంట్ పరిధిలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు మరియు గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన ప్రాతినిధ్యం సాధించేలా అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమాచారం సేకరణ, నాయకులు,కార్యకర్తల సమన్వయంతో పని చేసే అంశాల్లో మార్గనిర్దేశంతో పనిచేస్తామని తెలిపారు .

## పొరుగు జిల్లాలోనూ ఘన సన్మానం అందుకున్న డా. చెరుకూరి గంగులయ్య

**మదనపల్లిలో మాలల ఆధ్వర్యంలో శాలువా, తలపాగాతో సత్కారం**

**జాతి ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపు**

**ఎస్సీ, ఎస్టీలకు సేవలందించినందుకు ఉత్తమ సేవా అవార్డు**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 6 (సీమవార్త బ్యూరో) :** శ్రీ సత్యసాయి జిల్లాకు పొరుగున ఉన్న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో డాక్టర్ చెరుకూరి గంగులయ్యకు ఘన సన్మానం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు చేస్తున్న సేవలను గుర్తించి కలెక్టర్, ఎస్పీ, మంత్రి సవిత ద్వారా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సందర్భంగా మదనపల్లె బేబీ వెల్కం ఆవరణంలో మాలలందరూ కలిసి శాలువా కప్పి, తలపాగా పెట్టి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ మాలలందరూ ఐక్యంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని, మనలో ఎన్ని విభేదాలున్నా ఈర్ష్య, ఇగోలు పక్కనపెట్టి జాతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. పిల్లలను బాగా చదివించాలని, వారానికి కనీసం గంట రెండు గంటలు డాక్టర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జాతి అభివృద్ధికి కేటాయించాలని కోరారు. రాజకీయ పార్టీలు మాలలను తక్కువగా చూస్తున్నాయని, ఎంత ఎదిగినా ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు అయినా తమ జాతిని మర్చిపోవద్దని, లేకపోతే భవిష్యత్తు శూన్యమవుతుందని హెచ్చరించారు. అనంతరం రిటైర్డ్ ఎంఈఓ బి.రెడ్డప్ప, దళిత సంఘర్షణ సమితి సెక్రటరీ కె.నరసింహులు తదితరులు మాట్లాడుతూ మాలల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని, ప్రతి ఆదివారం మున్సిపాలిటీ రూముల్లోని చిన్నప్ప గారి రూమ్ లో జరిగే సమావేశాలకు హాజరై సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చిన్నప్ప, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ముని వెంకటప్ప, నాగరాజు టీచర్ తదితర మాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లమాడ:సెప్టెంబర్06 (సీమ వార్త):** మండల కేంద్రంలోని సత్యమ్మ దేవాలయంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మండల టిడిపి నాయకులు కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భర్త శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనం నిర్వహించారు.అనంతరం సత్యమ్మ తల్లికి పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి అందరికీ పంచుతూ ఒకరినొకరు తినిపించుకుంటూ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయిబాబాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు మాట్లాడుతూ... మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, దివంగత పల్లె ఉమా తనయుడు,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆమె భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్యమ్మ తల్లి దేవాలయంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ గా విద్య,రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన ముందు ఉంటారన్నారు. అయితే రాజకీయాల్లోకి వచ్చి పుట్టపర్తి ప్రజలకు మరిన్ని సేవలు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక టిడిపి కార్యకర్తలకు అండగా ఉండి ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందజేసే వ్యక్తిన్నారు.అలాగే పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, విద్యారంగంలో మరింత సేవ చేయాలని సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైలే రామచంద్ర,అరవింద్ బాబు,డి.భువనేశ్వర్ రెడ్డి, ఆర్కే టైలర్ రామకృష్ణ, ఎస్.నరసింహులు,ఎస్. కేశవరెడ్డి,కే.లోకేష్, పి.చంద్ర,డి.హనుమంత్ రెడ్డి,అగ్గి రాముడు, ఓబుళపతి,జనార్ధన్, రెడ్డప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి





**యాడికి సెప్టెంబర్ 06 ( సీమ వార్త )** యాడికి మండలంలో పర్యటించిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యాడికి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి నగరూరు బ్రహ్మానందరెడ్డి యాడికి మండలంలోని చింతలాయపల్లి గ్రామానికి చెందిన పేరం రామిరెడ్డి (రామయ్య) ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహ మహోత్సవానికి శ్రీ కోన రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే యాడికి లోని కోట వీధికి చెందిన వెల్లబోయిన ఎరుకళప్ప కోడలి సీమంతం కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చందన శివ చింతలాయపల్లి రోసి రెడ్డి పిన్నేపల్లి శేఖర్ రెడ్డి నారాయణరెడ్డి జూటూరు భాస్కర్ రెడ్డి కళ్ళమడి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారులి

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం

యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం




**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 06 సీమవార్త :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వెంకట నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల) ఆవరణంలో ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కంటి వైద్య శిబిరమును, దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరమునకు 62 మంది కంటి రోగులు పాల్గొనగా, 32 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. నేటి ఈ శిబిరమునకు దాతలుగా కీర్తిశేషులు పిఆర్ సరోజమ్మ జ్ఞాపకార్థం భర్త పిన్ను రామకృష్ణ, హరిప్రసాద్ వారి కుటుంబ సభ్యులు పరిమళ, శైలజ వ్యవహరించడం పట్ల యువర్ ఫౌండేషన్ తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ తరఫున సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి, దాత పిన్ను రామకృష్ణ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ తరఫున వందలాదిమందికి వైద్య చికిత్సలను అందించి, కంటి చూపు కలిగించడం ఆనందించదగ్గ గర్వించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి డాక్టర్ ప్రాంశు కటీపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను రోగులకు వివరించారు. శిబిరమునకు వచ్చిన వారందరికీ కూడా టిఫిన్, భోజనముతో పాటు ఉచిత రవాణా, ఉచిత ఆపరేషన్, ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ రాధాకృష్ణ, డాక్టర్ బి వి సుబ్బారావు, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, చాంద్ బాషా, మాజీ కౌన్సిలర్ కేతా లోకేష్ సత్రశాల మల్లికార్జున ,సికిందర్, గరే రమేష్ బాబు, కళ్యాణ్, శివారెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## కదిరిలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నేతల పర్యటన

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎం.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో వినతి

ఉరుము, కొమ్ము కళాకారులకు పెన్షన్ కల్పించాలని విజ్ఞప్తి

సీఎం దృష్టికి తీసుకెళ్తామన్న పనతల సురేష్, బసవరాజు




**పుట్టపర్తి, సెప్టెంబర్ 6 (సీమ వార్త బ్యూరో) :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు పనతల సురేష్, ప్రధాన కార్యదర్శి బసవరాజు (మందలపల్లి) లకు జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గోపీనాథ్ (ఆస్ట్రేలియా త్రిపుర రిసార్ట్ అధినేత) పట్టు శాలువా, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్.మూర్తి, రాష్ట్ర ఉరుము కళాకారుల అధ్యక్షులు చియ్యేడు రాము, జిల్లా కో-ఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర, కళాకారులు ఓబయ్య, దళిత మోర్చా నాయకులు రాష్ట్ర నేతలను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రాయలసీమలోని అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో మాల కులస్తులు ఉరుము, కొమ్ము కళలను నమ్ముకుని జీవిస్తున్నారని, గతంలో డప్పు కళాకారులకు పెన్షన్ ఇచ్చి తమను విస్మరించారని, కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉండటంతో తమకు కూడా పెన్షన్ కల్పించాలని కోరారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర నేతలు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది.

శ్రావణి అధ్యాపకురాలు.



**ధర్మవరం సెప్టెంబర్ 06, సీమ వార్త ;** ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అని రాష్ట్ర అవార్డు గ్రహీత పీవీ శ్రావణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయుల జాబితాను ఇటీవలే ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న వీరికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. దీంతో సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విజయవాడలోని ఏవన్ కన్వెన్షన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా పురస్కార పత్రముతో పాటు బంగారు పతకము 20వేల రూపాయల విలువచేసే చెక్కును వారి చేతులమీదుగా అందుకున్నారు. 2013లో మొట్టమొదటిసారిగా నాకు ఉద్యోగం వచ్చిందని పుట్టపర్తి మోడల్ కళాశాలలో పని చేశారని తెలిపారు. అనంతరం 2022 నుండి ధర్మవరం మోడల్ కళాశాలలో పనిచేస్తున్నారని తెలిపారు. మొట్టమొదటిసారిగా రాష్ట్ర అవార్డు రావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, 2025లో జిల్లా అవార్డు కూడా పొందాలని తెలిపారు.తదుపరి అకుంఠిత దీక్షతో విద్యార్థులకు నా వంతుగా విద్యను బోధిస్తూ బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఏది ఏమైనా నాకు ప్రభుత్వం ద్వారా ఉత్తమ అవార్డు రావడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింతగా ఉత్తమ బోధన చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి అవార్డు రావడం పట్ల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపక, బోధ నేతర బృందం అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు.

## కల్వకుంట్ల చంద్ర సేన గుప్త జయంతి మహోత్సవాలు

ఆర్యవైశ్య పాత్రికేయులకు ఘన సన్మానం




**పులివెందుల సెప్టెంబర్ 6 (సీమ వార్త):** పులివెందుల పట్టణంలో వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కలం కుంట్ల చంద్ర సేనగుప్త జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ జర్నలిస్టుల దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ అలాగే ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలో ఆర్యవైశ్య పాత్రికేయులకు సన్మానం నిర్వహించారు పాత్రికేయులు దుద్దే పుల్లయ్య( కదిలించే వార్త) మిట్ట మహేష్ (సీమ వార్త) వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాలేపాటిహరి ఆర్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు వాసవి క్లబ్ నాయకులు రాజుల సుబ్రహ్మణ్యం, మేడం దినేష్ గుప్తా దిండుకుర్తి నాగభూషణం వినోద్ కుమార్, మహేష్ వాసవి వనిత క్లబ్ మేడా సుబ్బరత్నమ్మ,, తల్లం స్వర్ణలత, సుంకు సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సకాలంలో విద్యుత్తును సరఫరా చేసిన అధికారులు

**సోమందేపల్లి సెప్టెంబర్ 6 సీమ వార్త** మండల కేంద్రంలోని హంద్రీనీవా కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే 11 కె.వి విద్యుత్ స్తంభాలను డామేజ్ చేయడంతో వెంటనే అధికారులు వాటిని గుర్తించి మరమ్మత్తు పనులు శరవేగంగా చేశారు. రైతులకు రెండు రోజులు గా కరెంటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే వీటిని గమనించిన విద్యుత్ ఏఈ పరమేశ్వర్ రెడ్డి తక్షణమే లైన్మెన్ లకు ఆ పనిని అప్పజెప్పి తొందరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శరవేగంగా విద్యుత్ లైను మరమ్మత్తులు చేసి రైతులకు సకాలంలో విద్యుత్తును సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో రైతులు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



## నూతన యోగా మందిరం ప్రారంభోత్సవం

ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 06 సీమవార్త** :పట్టణంలోని మాల గుండ్ల వకీలు పెద్దయ్య మున్సిపల్ కాంప్లెక్స్ లో (టెర్రస్ పైభాగం) కళా జ్యోతి సర్కిల్ వద్ద సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన యోగా మందిరం ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నామని ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే సంకల్పంతోనే ఈ నూతన యోగా మందిరమును ప్రారంభిస్తున్నామని తెలిపారు. యోగా వల్లనే మనశ్శాంతి తో పాటు పూర్తి ఆరోగ్యమును పొందవచ్చునని తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సత్య సాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు బిక్షమయ్య గురూజీ, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా విశిష్ట అతిదురుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఆర్డీవో రామభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, డి ఎస్ పి బి జగన్నాథరాజు, శ్రీ సత్య సాయి జిల్లా క్రీడల అధికారి కిషోర్రాజు హాజరవుతున్నట్టు వారు తెలిపారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌భూపాల్ రెడ్డి చప్పిన మహేష్ నాయుడు




**టి సుండుపల్లి సెప్టెంబర్ 6సీమ వార్త** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌భూపాల్‌రెడ్డి సూచించారు. ఆదివారం సుండుపల్లి మండల కేంద్రం సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను టీడీపీ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడుతో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటలను రుచి చూసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, పాఠశాలలో అందుతున్న వసతుల గురించి తెలుసుకున్నారు.విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతోపాటు విద్య, వసతి, మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పథకాల అమలులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్సీ సూచించారు.ఈ కార్యక్రమంలో రాయవరం టీడీపీ నాయకుడు శంకర్, పాఠశాల సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అశోక్ కుమార్.

**పెనుకొండ సెప్టెంబర్ 6 సీమవార్త.** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా రొద్దం మండలం వైటి రెడ్డి పల్లి లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీద గా తీసుకున్నారు.అలాగే తన సేవలు గుర్తించి ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు 2026 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ చేతులు మీదగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ జీవితం ఒక స్ఫూర్తి దాయకమన్నారు.2016లో ఉపాధ్యాయ వృత్తి లోకి అడుగు పెట్టానన్నారు. కుందుర్పి మండంలం కెంచెపల్లిలో 2021 వరకు విద్యార్థులకు సేవలు అందించానని, 2021నుండి 2025 వరకు గుడిబండ మండంలో పనిచేశానన్నారు.ప్రస్తుతం వైటి రెడ్డి పల్లిలో ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థుల అభ్యసనాన్ని మరింత ఆసక్తి కరంగా మార్చేందుకు లోకాస్ట్, నోకాస్ట్ టీఎల్ఎంలు రూపొందిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణ రాష్ట్ర స్థాయి లో ఉత్తమ టీఎల్ఎం మేకర్ గా బహుమతులు అందుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు.నా నిరంతర సేవా ప్రయానానికి గుర్తింపు గా 2026 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జీవితంలో మరుపురాని గర్వించ దగ్గ గట్టమన్నారు.తల్లిదండ్రులు ప్రోత్సాహం,తోటి ఉపాధ్యాయుల సహకారం,నా విద్యార్థుల ప్రేమతో ఈ అవార్డు లభించిందన్నారు.వారి ప్రేమను మరువలేనన్నారు.విద్యార్థుల జీవితాలలో మార్పులు తీసుకు రావడమే తన మొదటి కర్తవ్యమన్నారు.ఉపాధ్యాయుడిగా నిరంతరం నేర్చుకుటూ ఇతరులకు పంచడమే నా ధ్యేయమన్నారు.నా ఈ వార్డుకు కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



సోమవారం 7 సెప్టెంబర్ 2026
సీమ వార్త తెలుగు దినపత్రిక

# బీఎస్పీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సభ పోస్టర్ విడుదల.



శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్.




**ధర్మవరం సెప్టెంబర్ 06, సీమ వార్త;** ధర్మవరం పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 09న నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సభ పోస్టర్‌ను ఆదివారం నాడు ధర్మవరం లో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ, సెప్టెంబర్ 09న ధర్మవరం పట్టణంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సభకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో బీఎస్పీ అధికారిక ఏనుగు గుర్తుపై పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. తుంపర్తి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యేకు, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కనిపించడం లేదా? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "ఎమ్మెల్యే, మంత్రి తుంపర్తి కాలనీకి వచ్చి ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించి, ఏ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారో స్పష్టమైన గడువు ప్రకటించాలి అని, ఇక హామీలు కాదు.. పనులు కావాలి" అని సాకే వినయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ సమస్యల పరిష్కారంపై మంత్రి పొంగూరు నారాయణ, గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతులపై మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. "ధర్మవరం అభివృద్ధి కాగితాల్లో కాదు.. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో కనిపించాలి అని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఎస్పీ ప్రశ్నిస్తూనే ఉంటుంది" అని సాకే వినయ్ కుమార్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 09న జరిగే సన్నాహక సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బీఎస్పీ డివిజన్ అధ్యక్షులు నారాయణస్వామి, నాయకులు హరి ప్రసాద్, సాకే హరి కుమార్, లక్ష్మణ్ణ, ఆనంద్, జుబేర్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్ర రెడ్డి కి ఘన నివాళులు.





**పెనుకొండ సెప్టెంబర్ 6 సీమవార్త.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత ఎస్. రామచంద్ర రెడ్డి 83వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఆయన ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, కన్వీనర్లు శ్రీ రాములు యాదవ్, ఈశ్వర ప్రసాద్, కౌన్సిలర్ గీతా హనుమంతు, నరహరి, నీరుగంటి చంద్ర, చంద్ర కాంతమ్మ, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, నారాయణ స్వామి, మావటూరు గోపాల్, మరువపల్లి శ్రీ నాథ్, ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ సభ్యులు, ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు కోడి పందెరాయుల్లు అరెస్ట్

-రూ.22,500 నగదు స్వాధీనం



**వేంపల్లె, సెప్టెంబర్ 06, సీమవార్త :** మండలంలోని టి. వెలమవారిపల్లె గ్రామంలో ఆడుతున్న కోడి పందెంపై పోలీసులు దాడి చేశారు. దీంతో 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 22500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. ఆదివారం సమాచారం మేరకు పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ ఆదేశాల మేరకు సిఐ నరసింహులు ఆధ్వర్యంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్ టి. వెలమవారిపల్లె గ్రామ సమీపంలో ఆడుతున్న కోడి పందెంపై దాడి చేసినట్లు తెలిపారు. కోడి పందెం ఆడుతున్న 6 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే వారి వద్ద నుంచి రూ 22500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ లు ఆలీ, నాయక్ తో పాటు పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ విభజనపై సెప్టెంబర్ 8న గ్రామ సభ

**టి సుండుపల్లి సెప్టెంబర్ 6సీమ వార్త** మండల పరిధిలోని సోతంవారిపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు తెలియజేయడమేమనగా గతంలో ప్రభుత్వ ఉత్తర్వులు +.వా.వీం.చీశీ.340, పంచాయతీరాజ్ ఇ రూరల్ డెవలప్‌మెంట్ (జుఇ=) శాఖ, తేదీ 13-02-2020 ప్రకారం సోతంవారిపల్లి, గుండ్లపల్లి పంచాయతీలను కలిపి సోతం వారిపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం సోతంవారిపల్లి గ్రామ పంచాయతీని తిరిగి సోతంవారిపల్లి గుండ్లపల్లి అనే రెండు గ్రామ పంచాయతీలుగా విభజించాలనే అభ్యర్థనలు ఆయా గ్రామాల ప్రజల నుంచి అందాయి. ఈ నేపథ్యంలో ప్రజల అభ్యర్థన మేరకు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సభ నిర్వహించాలని నిర్ణయించారు. 2026 సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 11.00 గంటలకు సోతంవారిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడుతుంది. కావున సోతంవారిపల్లి మరియు గుండ్లపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలందరూ తప్పక గ్రామ సభకు హాజరై, పంచాయతీ విభజనకు సంబంధించిన తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరడమైనది.

## వేరుశనగ పంటను పరిశీలించిన ఏపీ రైతు సంఘం

జిల్లా కమిటీ సభ్యుడు నరసేగౌడ్



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త** మండల పరిధిలోని గొల్లపల్లి, కొండంపల్లి, రెండు గ్రామాల వేరుశనగ పంటలను నాగరాజు రైతు పొలంలో పరిశీలించడం జరిగింది .రైతు కూలీలు విత్తనాలు వ్యవసాయ పెట్టుబడులు అన్నీ కలిపి ఎకరాకు 50 వేల రూపాయలు ఖర్చయిందని రైతు వాపోయాడు. అదేవిధంగా కంది పంట కూడా 25 వేల రూపాయలు పెట్టుబడి అవుతుందని రైతు హనుమంతు ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకు ప్రభుత్వం వెంటనే పంట బీమా నష్టపరిహారం విడుదల చేయాలి రైతులకు అందరికి కూడా ఉచిత బీమా అమలు చేయాలి అని, మడకశిర మండలం తో పాటు సత్యసాయి జిల్లా మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలి అని పశువులకు గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయాలి అదేవిధంగా గ్రామాలలో పశువుల నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో రైతులు గౌడయ్య హనుమంతు, రంగమ్మ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పులివెందుల, బద్వేల్ లో క్రెడిట్ సొసైటీ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలి



**వేంపల్లె, సెప్టెంబర్ 06, సీమవార్త** : పులివెందుల, బద్వేల్ ప్రాంతాల్లో క్రెడిట్ సొసైటీ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని బ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పివిఎస్ వి ప్రసాదరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2015లో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ల్లో రాష్ట్ర వ్యాప్తంగా 75వేల మంది బ్రాహ్మణులు సభ్యత్వం కలిగి ఉన్నట్లు తెలిపారు సభ్యత్వం కలిగి ఉన్న క్రెడిట్ సొసైటీ కార్యాలయాలు ప్రస్తుతం జిల్లాకు ఒకటి ఉన్నాయని వాటి సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంకు 70 కిలోమీటర్లు దూరంలో ఉన్న ప్రాంతాలనుండి బ్రాహ్మణులు కేంద్ర కార్యాలయాలకు రాలేక పోవడం వలన సభ్యత్వాలు పెరగడం లేదన్నారు. జిల్లాలోని బద్వేల్ పులివెందుల ప్రాంతాలలో కార్యాలయాలు ప్రారంభిస్తే బ్రాహ్మణులకు అందుబాటులో ఉండటమే కాక నిరుద్యోగ బ్రాహ్మణులకు ఉద్యోగ అవకాశం వస్తుందని అన్నారు. బాపట్లలో ఏర్పాటు చేసినట్లుగా కడప జిల్లా లో కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం, సత్యసాయి జిల్లాలోని బ్రాహ్మణులకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

## అక్రమంగా షెడ్డు, మొక్కలను తొలగింపు వారిపై చర్యలు తీసుకోండి

పోలీసులకు పిర్యాదు చేసిన బాధితుడు ముత్యాలప్ప





**సోమందేపల్లి సెప్టెంబర్ 6 సీమ వార్త** మండల కేంద్రంలోని 44 వ జాతీయ రహదారి పక్కన గల సర్వే నెంబర్ 771- లో 1.30 సెంట్ల స్థలంలో అక్రమంగా షెడ్డు, వాటర్ ఫిల్టర్ సామాగ్రి, మొక్కలు, డ్రిప్ పైపులను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ముత్యాలప్ప స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా సాయి నగర్ కు చెందిన ముత్యాలప్ప మాట్లాడుతూ నాకు సంబంధించిన 1.30 సెంట్ల స్థలంలో రేకులతో నిర్మించిన 3 షెడ్డు లను, సాగు చేసిన మొక్కలను, డ్రిప్ పరికరాలను, అదేవిధంగా గత 4 సంవత్సరాలుగా మినరల్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాను. తాను ఆదివారం ఊరిలో లేకున్న సమయంలో తమ బంధువు అయిన ధనలక్ష్మి ఆమె కుమారుడు ఉమేష్ బెంగళూరు నుంచి వచ్చి ఈ స్థలం నాదంటూ రెండు జెసిబిలతో రేకుల షెడ్డులను వాటర్ ఫిల్టర్ రూములను అక్రమంగా తొలగించ్చినట్లు తెలిపారు. రూముల వెనకవైపు వైపు ఉన్న తోటను క్లీన్ చేయించింది. దీంతో బాధితుడికి దాదాపు 46 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని వాపోయాడు. తన భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**పులివెందుల సెప్టెంబర్ 6 (సీమ వార్త):** జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికై, శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ గారిచే సన్మానం అందుకున్న రామకృష్ణయ్య గారిని స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారి స్వగృహం నందు ఘనంగా సన్మానించింది. అధ్యక్షులు రాజు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రామకృష్ణయ్య గారి సేవలు అభినందనీయం, ఆదర్శప్రాయం అన్నారు. పనిచేసిన ప్రతి పాఠశాలను అభివృద్ధికి చిరునామాగా మలచిన ఘనత ఆయనదని కొనియాడారు. అంకాలమ్మగూడూరు, వేముల, లక్కీరెడ్డిపల్లె, హిమకుంట్ల, పెద్దకుడాల పాఠశాలలను తన అద్భుతమైన నాయకత్వ పటిమతో ఒకవైపు విద్యార్థుల సంఖ్యాపరంగా, మరోవైపు విద్యాప్రమాణాలపరంగా, ఇంకోవైపు మౌళిక వసతుల పరంగా ఉన్నత స్థాయికి చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్యా ఉపాధ్యాయ బృందం సభ్యులు గుజ్జుల క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఏ ఐ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో నిరుపేద యువతి వివాహం



**పులివెందుల సెప్టెంబర్ 6 (సీమ వార్త):** పులివెందుల పట్టణంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఓ నిరుపేద యువతి వివాహాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ వరప్రసాద్, విలేకరి రమేష్ లు పాల్గొన్నారు. వారు పెళ్లికొడుకు, పెళ్లికూతురు కుటుంబ సభ్యులు, బంధువులు మరియు అతిథులకు స్వయంగా బిర్యానీ వడ్డించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా సమాజ సేవలో భాగంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నిర్వాహకులు, సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. కార్యక్రమాన్ని షేక్ మహబూబ్ పీరా (నేషనల్ డైరెక్టర్ ఇ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్), షేక్ మహమ్మద్ అక్రం హుస్సేన్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ సెల్), షేక్ మాబు సుభాన్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ -- పబ్లిక్ రిలేషన్స్), షేక్ మహమ్మద్ నజీర్ (కడప జిల్లా చైర్మన్ -- హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సెల్), షేక్ మహమ్మద్ షకీర్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ -- యాంటీ కరప్షన్ సెల్) ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు షాహుల్, షరీఫ్, సతీష్, వంశీ, రాకేష్, కృతిక్, జ్ఞాని, రక్షిత్, లోకేష్ తదితరులు పాల్గొని సేవలందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

సోమవారం 7 సెప్టెంబర్ 2026

సీమ వార్త తెలుగు దినపత్రిక

# కడప - బెంగళూరు బ్రాడ్ గేజ్ రైల్వే పనులు పునః ప్రారంభించాలి

**ముద్దనూరు - ముదిగుబ్బ బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేయాలి**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె, సెప్టెంబర్ 06, సీమవార్త :** కేంద్రంలోని,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలకు,డబుల్ ఇంజన్ సర్కార్ కు రాయలసీమ సమగ్ర అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే అర్ధాంతరంగా ఆగిపోయిన కడప- రాయచోటి -మదనపల్లి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం పనులను పున: ప్రారంభించాలని, ముద్దనూరు- పులివెందుల- ముదిగుబ్బ -పుట్టపర్తి నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ పై రెండు రైల్వే మార్గాలు రాయలసీమలోని కడప, అన్నమయ్య,చిత్తూరు సత్యసాయి, అనంతపురం జిల్లాలక సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతా యన్నారు. రాయలసీమ ప్రాంత రైతుల, వినియోగదారుల, అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం 2008 -09 రైల్వే బడ్జెట్ లో నాటి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు నాటి కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కడప- రాయచోటి - మదనపల్లి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేసింది. దీని పొడవు 255.40 కిలోమీటర్లు.ఇందులో 205 కిలోమీటర్లు ఆంధ్ర ప్రదేశ్ లో మిగిలిన 50.4 కిలోమీటర్లు కర్ణాటక రాష్ట్రంలో. నిధులలో 50% కేంద్ర ప్రభుత్వం,50% రాష్ట్రప్రభుత్వం భరించే షరతులతో మంజూరు అయింది.2008-09 అంచనాల మేరకు ప్రాజెక్టు జయం వ్యయం 3038 కోట్ల రూపాయలు. 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారు. నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలి . మొదటి దశలో కడప నుండి పెండ్లిమర్రి వరకు, రెండవ దశలో పెండ్లిమర్రి నుండి రాయచోటి మీదుగా మదనపల్లి వరకు, మూడవ దశలో మదనపల్లి నుండి ఆంధ్ర కర్ణాటక సరిహద్దు అయిన ముల్బాగల్ వరకు, నాలుగో దశలో ముల్బాగల్ నుండి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యే విధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగింది. ఇందులో మొదటి దశ కడప నుండి పెండ్లిమర్రి వరకు 21. 80 కిలోమీటర్ల పని పూర్తయింది.351 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అయింది..ఆంధ్రప్రదేశ్ వాటాగా రు 132. 39 కోట్లు చెల్లించడమైంది.దురదృష్టవశాత్తు 2019లో రాష్ట్రంలో వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వని కారణంగా, భూసేకరణ పూర్తి చేయని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా పరిస్థితిలో మార్పు లేదు.ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభమయ్యేటట్లు చూడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముద్దనూరు -పులివెందుల, ముదిగుబ్బ -పుట్టపర్తి నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 105. 31 కిలోమీటర్ల పొడవుతో 2550 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో డి పి ఆర్ సమర్పించడమైనది.ఇందులో చిన్నదుద్యాల, మల్లేలా, మదూరు, పులివెందుల, అంబకపల్లి, దొరిగల్లు, గునిపల్లి, బుచ్చయ్య గారి పల్లి రైల్వే స్టేషన్లు ఉంటాయి . ఈ రైల్వే లైను కడప, సత్యసాయి, అనంతపురం జిల్లాల ప్రజానీకానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వంతో మాట్లాడి ఈ ప్రాజెక్టును మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేటట్లు చూడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఖ

# చిరకాలంగా ఉన్నటువంటి రైతుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలి..

**కేంద్ర మంత్రికి విన్నవించిన రైతులు.**

**విలేకరుల సమావేశంలో భూ యజమానులు.**



**గాండ్లపెంట, సెప్టెంబర్ 6 సీమ వార్త....** తమిళనాడు ప్రాంతంలో చిరకాలంగా ఉన్నటువంటి రైతుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని మండలంలోని మడుగు వారి గొంది రెవిన్యూ గ్రామంలో సాగు చేస్తున్న భూ యజమానులు కోరుతున్నారు. ఈ సందర్భంగా భూ యజమానులు ఆదివారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా తమిళనాడు మాజీ పార్లమెంటు సభ్యుడు నరసింహన్ నేతృత్వంలో రెండు రోజుల క్రితం తమిళనాడులోని తెలుగు రైతులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలపై పలువురు రైతులు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరినీ కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు రవీంద్రనాథ్ రెడ్డి, అరుణ్ రాజన్, మురళి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు నరసింహన్ నేతృత్వంలో కేంద్ర మంత్రిని కలిసి రైతులకు సంబంధించిన పలు సమస్యలపై ప్రస్తావించామన్నారు. ముఖ్యంగా ఎస్ టి ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డును మంజూరు చేసిన నితిన్ గట్కరిని నరసింహన్ అభినందిస్తూనే ఈ ప్రాంతంలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు ప్రాంతంలోని హోసూర్ వద్ద కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సాటిలైట్, టౌన్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డు నిర్మించడానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు నరసింహ స్వాగతించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్ష మేరకు రహదారి నిర్మాణానికి చొరవ చూపిన, ప్రధానమంత్రి మోడీ,కేంద్ర రవాణా శాఖ మంత్రి, నితిన్ గట్కరిలకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా హోసూరు ప్రాంతంలోని ఎస్ టి ఆర్ ఆర్ ప్రభావితమైన రైతులు వెంకట మునియప్ప, రవీంద్రనాథ్ రెడ్డి, మురళి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు రవాణా అనుసంధానం, వ్యవసాయ భూములు, రాకపోకల సమస్యలపై కేంద్ర మంత్రి దృష్టికి మాజీ పార్లమెంట్ సభ్యుడు నరసింహ నేతృత్వంలో తీసుకెళ్లినట్లు విలేకరులతో తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ సర్వీస్ రోడ్డు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి నితిన్ గట్కరి ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారన్నారు. అక్కడి రైతులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం కల్పించడంతోపాటు, మౌలిక వసతులు కొనసాగించడం, అభివృద్ధి జరగాలన్నారు. అంతేకాకుండా పరిహారం సమస్యను అత్యంత త్వరగా పరిష్కరించేందుకు తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలని నారసింహన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని రైతు నేతృత్వ బృందం తెలియజేసింది

## కేతిరెడ్డి కాలనీలో మసీదు సమస్యపై సందర్శన - మసీదు అభివృద్ధికి తోడ్పాటు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**చిలకం మధుసూదన్ రెడ్డి.**



**ధర్మవరం సెప్టెంబర్ 06, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని 28వ వార్డు కేతిరెడ్డి కాలనీలోని ముస్లిం మైనార్టీల ఆహ్వానం మేరకు విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకశీ మధుసూదనరెడ్డి కేతిరెడ్డి కాలనీలోని మసీదులో వున్న చిన్న చిన్న సమస్యలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మసీదుకు సంబంధించి ఉన్నటువంటి ఏవైనా ఇబ్బందులు అన్నింటిని సత్వరమే పరిష్కారం చేస్తామని మైనారిటీ సోదరులకు హామీ ఇచ్చారు. అనంతరం వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ కాలనీలలో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానికులు చిలకం మధుసూదన రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మసీదు స్థలంలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం సమస్యను గుర్తించి, ఏ ఈ నాగభూషణ్ తో మాట్లాడి విద్యుత్ స్తంభాన్ని కొంత పక్కకు జరిపి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే వార్డులోని చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని, చేనేత నేస్తం రానివారికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి తగిన న్యాయం చేస్తామని, వారి ఇబ్బందులను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట 28వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆశాభి, వార్డ్ ఇంచార్జ్ సరితాల భాష, జనసేన పార్టీ నాయకులు సరితాల దస్తగిరి, డిష్ రాజు, లోని కోట బాబు, కోటి రాజారెడ్డి, ఎస్ అశోక్,కె రామకృష్ణ, ఎస్ గోపాల్, ఎస్.మహమ్మద్ ఖాన్, చౌడయ్య జనసేన కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి.

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల**





ఫుడ్ ఫ్యాక్టరీ నిర్వాహకులు ప్రజలకు నాణ్యతతో కూడిన భోజనం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి తెలిపారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం సిరా తాలూకా లింగదహల్లి గేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీరీ ఫ్యామిలీ ఫుడ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ ,కార్యక్రమంలో పాల్గొని ఫ్యాక్టరీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వందలాదిమంది భోజనాల కోసం ఫుడ్ ఫ్యాక్టరీ కి వస్తూ ఉంటారని వారందరికీ నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు రాజును కోరారు. ఇప్పటికే చంద్రబాబు సమీపంలో జరుగుతున్న కాశ్మీర్ ఫ్యామిలీ రెస్టారెంట్ అందరికీ అనుకూలంగా ఉండటం తో ప్రతి ఒక్కరూ ఆ హోటల్ను మెచ్చుకుంటున్నారని అదే విధంగా సంస్థ మరింత అభివృద్ధి సాధించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అధ్యక్షులు దాసిరెడ్డి, కన్వీనర్ ఈరన్న ఏపీఐఏసీ డైరెక్టర్ రామకృష్ణ, కన్వీనర్ తిప్పేస్వామి, యూనిటీ ఇన్చార్జ వెంకటేష్, రెస్టారెంట్ ఇంచార్జ్ మంజునాథ్, నాగేంద్ర, ఫుడ్ ఫ్యాక్టరీ యజమాని రాజు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తను పరామర్శిన జడ్పీటీసీ



**వేంపల్లె, సెప్టెంబర్ 06, సీమవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్త వెంకట సుబ్బయ్యను జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని కత్తులూరు పంచాయతీలోని తాటిమాకులపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్త వెంకట సుబ్బయ్య ఇటీవల గుండెకు అపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ఆదివారం తాటిమాకులపల్లెకు వెళ్లి వెంకట సుబ్బయ్యను ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అలాగే ధైర్యంగా ఉండాలని ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ తరుపున ఆదుకొంటామని జడ్పీటీసీ హామీ ఇచ్చారు. ఈయన వెంట కత్తులూరు మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకుడు మోహన్ రెడ్డి ఉన్నారు.

## హిందూపురం, కలిపి,రొద్దం కు ఏ పీ యస్ ఆర్ టీ సీ బస్ లు పునరుద్ధరించండి...

**విద్యార్థులు, రోజుకూలీలు, పేషంట్లు , ప్రయాణీకులు , తదితరులు హిందూపురంపోవాలంటే తీవ్ర ఇబ్బందులు....**

**ఆర్ టీ సీ కీ కుడా రోజు నిత్యం ఆధాయానికి గండి...**

**మరో రోడ్ నుండి అయినా సర్వేసులు నడిపించి ప్రజలు సమస్యను పరిష్కరించాలని సంబంధించిన అధికారులను కోరిన ప్రేయణీకులు, విద్యార్థులు...**

**రొద్దం సెప్టెంబర్ 06(సీమవార్త)** మండల కేంద్రానికి హిందూపురం నుండి నిత్యం రెండు సర్విస్ లు ఒక్కో సర్విస్ ఆరు సింగల్ తో రెండు సర్వీసులు కలిసి ఏ 12సింగల్స్ తిరిగేవి. రోజు కలెక్షన్లు వారి టార్గెట్ కంటే ఎక్కువగా తీసుకెళ్ళేవి అని సమాచారం. అదేవిధంగా హిందూపురం నుండి నల్లూరు కీ ఆరు సింగల్ వచ్చేది. ఈ మూడు సర్వేసులు నుండి వందలదిమంది ప్రయాణీకులు, విద్యార్థులు, పేషంట్లు, రోజుకూలీలు, ఇలా ప్రయానించే వారు. కానీ ప్రస్తుతము కే. మరువపల్లి సమీపములోని బ్రిడ్జి పైన, మరియు కే. మరువపల్లి, భూధిపల్లి, పీ. రొప్పాలా దగ్గర ఆ రోడ్డు పై సీసీ రోడ్డు వేయడముతో ఉన్న మూడు బస్ లు ను ఆర్ టీ సీ అధికారులు నిలబెట్టడముతోవందలాది మంది ప్రయాణీ కులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నట్లు వారు తెలిపారు. కాబట్టి సంబంధిత ఆర్ టీ సీ అధికారులు దారి మళ్లించి హిందూపురం నుంచి పీ. రొప్పాల కు వచ్చి రొద్దం పోయే విధంగా నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు. పీ రొప్పాలా నుండి రొద్దం మండల కేంద్రముకు చాలా గ్రామాల నుండి ఎంతో మంది ఎన్ని అవసరాల పై వెళు తుంటారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.



## భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టాలి.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన శతచండీ హోమం కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోళ్ల మండలం కొత్తపాళ్యం గ్రామంలోని కొత్త తిరుపతి నందు రోళ్ల మాజీ ఎంపీపీ రత్నగిరి క్రిష్టప్ప నిర్వహించిన శ్రీవారి కల్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వక్తలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, భరత్, సీనియర్ టిడిపి నాయకులు కరికెర రవి స్వామి, క్లస్టర్ ఇంచార్జ్, మంజునాథ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, పంచాయతీ అధ్యక్షుడు నాగేంద్ర, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న




**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త** నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం జరిగిన వివిధ శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే ఈరన్న పాల్గొన్నారు. ముందుగా పరిగి మండలంలోని సీనియర్ పాత్రికేయుడు బిహెచ్ రాయుడు కుమార్తె వివాహానికి హాజరై అనంతరం, పావగడ, అమరాపురం, లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని వివాహ వేడుకలో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఈరన్న వీడితో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అశ్వత్ నారాయణ మాజీ చైర్మన్ ప్రకాష్ , ఎమ్మార్పీఎస్ నాయకుడు కేంచప్ప తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజుగోపాలప్ప, శ్రీనివాసులు అమరాపురం పాత్రికేయుడు శివాచారి కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం జరిగిన శుభ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. రోళ్ళ లో పెళ్లి వివాహాలకు, నామకరణం, శ్రీకృష్ణాష్టమి వేడుకలు, కాశ్మీర్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈరన్న. సింగల్ విండో అధ్యక్షుడు దాస్ రెడ్డి. బల్లె కట్ట ఈరన్న డాక్టర్ కృష్ణమూర్తి., భరత్.హేమంత్.రాజు. క్లస్టర్ మంజు. తదితరులు పాల్గొన్నారు..

## రామచంద్రారెడ్డి చిత్రపటానికి.... నివాళులు అర్పించిన... గోరంట్ల తెలుగు తమ్ముళ్లు

.... టిడిపి పార్టీ కార్యాలయంలో... రామచంద్రారెడ్డి జయంతి వేడుకలు.



**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త** మాజీ మంత్రి కీర్తిశేషులు రామచంద్ర రెడ్డి జయంతి సందర్భంగా తెలుగు గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకు సోమశేఖర్ సిక్స్ మెన్ కమిటీ సభ్యులు జయరాం, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్ క్లస్టర్ ఇంచార్జిలు జి నరేష్ యాదవ్ రోహిత్ యూనిట్ ఇన్చార్జిలో బూదిలి లక్ష్మీపతి మురళీమోహన్ సుభాన్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ ఐటీడీపీ రఘు తెలుగు అధ్యక్షులు అచ్యుత్ చౌదరి పోస్ట్ నవీన్ శ్రీశైలం శ్రీనివాసులు కాంట్రాక్టర్ లక్ష్మి నరసప్ప టిఎస్ యు ప్రతాప్ నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# దాతల సహకారంతో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తూ ముందుకు వెళుతున్నారు ఉపాధ్యాయ బృందం. వివరాలకు వెళితేశ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ సందర్భంగా 05-08-2026 మండలంలోని ఉపాధ్యాయులు 1,32,500 ఒకలక్ష ముప్పై రెండు వేల ఐదు వందలు. రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ పేద విద్యార్థులకు అందిస్తున్నారు. దానినే భాగంగానే ఈసారి కూడా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. 2023-2024 విద్యా సంవత్సరం లో 48,000 రూపాయలు, 2024-2025 విద్యా సంవత్సరం లో50,000. రూపాయలు,2025-2026 విద్యా సంవత్సరంలో 58,000 రూపాయలు ప్రస్తుత విద్యా సంవత్సరం లో 2026-2027 ప్రస్తుత విద్యా సంవత్సరం 1,32,500 రూపాయలు ఒక లక్ష ముప్పై రెండు వేల ఐదు వందల రూపాయలు పేద విద్యార్థులకు అందజేశామన్నారు. సరస్వతి కటాక్షం పుష్కలంగా ఉండి లక్ష్మి కటాక్షం లేక పేదరికం, ఇతర ఇబ్బందులతో సతమత మగుచున్న విద్యార్థులకు గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు 1,32,500 ఒకలక్ష ముప్పై రెండు వేల. ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయం కింది విద్యార్థులకు చేసినారు. వివిధ ప్రాంతాలలో వివిధ మండలాలకు వివిధ గ్రామాలకు చెందిన వారు జరుగుతున్న వారికి అందజేసిన ఆర్థిక సహాయం వివరాలు ఆర్.శాలిని ఈ ఈచలడ్డి బిఎస్సి అగ్రికల్చర్ తిరుపతి కి రూ12000, జి మమత ఎంపీసీ ద్వితీయ సంవత్సరం హనుమంతనహల్లి రోళ్ళ కు రూ12000,విబి లిఖిత్ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ మడకశిర కు15000, ఎన్ భవ్య ద్వితీయ సంవత్సరం బైపిసి పత్తికుంట. మడకశిర కు రూ8000, ఆర్ కావ్య ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ దొడ్డేరి. రోళ్ళ కు రూ8000, హెచ్ అంకిత ద్వితీయ సంవత్సరం బైపిసి ఇరిగేపల్లి. ఆగలి కు రూ 8000, కె హేమశ్రీ మొదటి సంవత్సరం బైపిసి బుల్లసముద్రం కు రూ 10,000, ఆర్ లాహిరి. మొదటి సంవత్సరం బైపిసి ఛత్రం మడకశిర కు రూ 10000, ఎన్ బృంద మొదటి సంవత్సరం బైపిసి గొల్లపల్లి. మడకశిర కు రూ 8000, ఏ.హీనా భాను మొదటి సంవత్సరం బైపిసి దొడ్డేరి. రోళ్ళ కు 8000,సినయన. మొదటి సంవత్సరం బైపిసి=+ హల్లి. ఆగలి కు రూ8000, ఆర్ పల్లవి మొదటి సంవత్సరం బైపిసి దేవరహట్టి. ఆగలి కు రూ 8000, వై ఎన్ శ్రావణి మొదటి సంవత్సరం ఎంపీసీ మడకశిర కు రూ 8000, డి సుమ మొదటి సంవత్సరం ఎంపీసీ బూదిపల్లి , రొద్దశీ




కు రూ 7000, వీరందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, బుల్లసముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, విశ్రాంత ఉపాధ్యాయుడు మారుతి, ఉపాధ్యాయ సంఘం నాయకుడు చంద్రమోహన్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు.ఖ

# మానవతా సేవలకు...రెడ్ క్రాస్ అంకితం.

... పురం లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సమావేశం.

.... పాల్గొన్న జిల్లా చైర్మన్, జిఎం సురేష్.




**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సమావేశం హిందూపురంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం, జీవిత సభ్యత్వాలను పెంచడం, మండల స్థాయి శాఖలను బలోపేతం చేయడం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి దానం ప్రాముఖ్యతపై జయంతి సభ్యులకు అవగాహన కల్పించారు. కంటి దానం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రజల్లో కంటి దానంపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. డా. శ్రీక్రాంతి కి ఘన సన్మానంఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ -- శ్రీ సత్యసాయి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. వెంకటరమణ సతీమణి డా. శ్రీక్రాంతి శ్రీ సత్యసాయి జిల్లాకు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అఫ్ హాస్పిటల్ సర్వీసెస్ గా నియమితులైన సందర్భంగా, జిల్లా రెడ్ క్రాస్ శాఖ తరఫున శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులందరూ డా. శ్రీక్రాంతి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆమె విజయవంతమైన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేయాలని, మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించడంతో పాటు మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. నిరంతర మానవతా సేవలకు రెడ్ క్రాస్ అంకితం ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా జీఎం సురేష్ మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి సభ్యులందరూ సమష్టిగా సహకరించాలని, సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న కొత్తవారు కూడా రెడ్ క్రాస్‌లో సభ్యులుగా చేరి మానవతా సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి జి.వి. విశ్వనాథ్ గారు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవలను జిల్లాలోని ప్రతి మండలం స్థాయికి విస్తరించే విధంగా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వి. విశ్వనాథ్ గారు, కోశాధికారి కుమార్ రెడ్డి గారు, మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. వెంకటరమణ గారు, జి. సాల్మన్ రాజు గారు, జగదీశ్వర్ గారు, పి. మల్లికార్జున గారు, రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు. “మానవతే మా లక్ష్యం -- సేవే మా సంకల్పం” అనే ఆశయంతో శ్రీ సత్యసాయి జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో సభ్యులు సంకల్పించారు.

## జేసీ నివాసానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ - ఘనంగా సన్మానించిన జేసీ ప్రభాకర్ రెడ్డి





**తాడిపత్రి, సెప్టెంబర్ 6 సీమ వార్త:** తాడిపత్రిలోని జేసీ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అబ్దుల్ అజీజ్ ను ఆప్యాయంగా స్వాగతించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లిం సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అబ్దుల్ అజీజ్ రాకతో జేసీ నివాసంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సభ్యులు, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బడిపంతులు మధుకు....జాతీయ నాయకత్వ పగ్గాలు.

.....జాతీయ స్థాయి నాయకత్వం లో మధు సూదన్ కు చోటు.

.... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగరికి....గోరంట్ల నాయకుల కృతజ్ఞలు



**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త.** గోరంట్ల మండల కేంద్రం లో ని చౌడప్ప భవన్ లో జరిగిన సన్మాన కార్య క్రమంలో సన్మాన గ్రహీత మధు సూదన్ మాట్లాడుతూ 1997 నుండి 2000 వరకు మాదిగ విద్యార్థి నేతగా కృష్ణన్న నాయకత్వం లో 2000 నుండి 2002 వరకు ఎం ఆర్ పి ఎస్ కన్వీనర్ గా ఆ తర్వాత ఎం ఈ ఎఫ్ లో జిల్లా రాష్ట్ర స్థాయి నాయకత్వం లో నిన్నటి వరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉన్న నన్ను జాతీయ స్థాయి సమన్వయ కార్యదర్శిగా ప్రకటించడం ఎంతో ఆనందాన్ని బాధ్యతని ఇచ్చిందని అన్న గారికి కృతజ్ఞతలు తెలిపిన ఈ కార్యక్రమం లో వివిధ సభ్యులు మాట్లాడుతూ మధు సూదన్ సేవలను గుర్తించి జాతీయ నాయకత్వం లో చోటు కల్పించడం 30 సంవత్సరాల గోరంట్ల మాదిగల కు గుర్తింపుగా భావిస్తున్నామని సీనియర్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు సైకిల్ నరసింహులు, మాజీ ఎంపీటీసీ గంగాద్రి, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు అంజినప్ప , రమణ , పూజారి ఓబులేసు మరియు పూజారి నరసింహులు నగేష్, కొమ్ము రామ చంద్ర, త్రివిక్రమ్ తెలిపి అభినందన లతో ఘనంగా సన్మానించారు

## కూటమి...శిలాఫలకాలపై సైలెంట్ కుట్ర..!!

-మొదటిపేజీ తరువాయి

బండరాల్ల తో ధ్వంసం చేసినట్లుగా అక్కడ ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. ఇటీవల గోరంట్ల కదిరి రోడ్డు నుంచి అటవీ ప్రాంతమైన కొలిమి పల్లి వరకు దాదాపు 12 కిలోమీటర్ల మేర రూ, 4.47 కోట్ల ఖర్చుతో తారు రోడ్డు పనుల ప్రారంభానికి మంత్రి భూమి పూజలు చేసి శిలాఫలకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోడ్డు పనులు పూర్తికాకమునుపే మంత్రి అధికారికంగా ప్రారంభించిన శిలాఫలకం ధ్వంసం వెనుక రాజకీయ కుట్రలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ జరపల్సి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

**ఎర్రయ్య గారి పల్లి వద్ద...**

మండలంలోని కోట కమ్మవారి పల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రయ్య గారి పల్లి గ్రామం వద్ద నుంచి మేరెడ్డి పల్లి వరకు మొదటిసారిగా రూ కోటి 14 లక్షల ఖర్చుతో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి మంత్రి సవితమ్మ చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి రోడ్డు ను ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో ఇటీవల అక్కడ అధికారికంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం లోని మంత్రి సవితమ్మ ఫోటోతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను సైతం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అభివృద్ధిని చూసి ఓర్వలేని వ్యక్తులే ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు ఎలా దారితీస్తాయోనని ఇలాంటి సంఘటనలు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూటమినేతలు అభిప్రాయపడుతున్నారు.

## ఎలక్షన్ ఏదైనా... పోటీకి నేను సై..!!

తాడిపత్రి, సెప్టెంబర్ 6 - సీమ వార్త

తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదు, కోడ్ కూడా కూయలేదు. అప్పుడే ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం పతాకస్థాయికి చేరింది. తాడిపత్రి రాజకీయం ఫుల్ హీట్ మీదుంది.

**పెద్దారెడ్డి సవాల్...**

అనంతపురం వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రతి చిన్నా, పెద్దా ఎన్నికల్లోనూ తాను పోటీ చేసి తీరుతానని శపథం చేశారు. ముఖ్యంగా తాడిపత్రి మున్సిపాలిటీలోని 48 వార్డుల్లోనూ తన బలాన్ని నిరూపించుకుంటానన్నారు. మున్సిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే ప్రజలు ఎవరి వెంట ఉన్నారో స్పష్టమవుతుందన్నారు. డబ్బులు పంచడం, దౌర్జన్యం చేయడం, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలనే దురుద్దేశాలు ఉంటే విడనాడాలని జేసీ వర్గానికి హితవు పలికారు. కాలం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదని, దమ్ముంటే జేసీ ప్రభాకర్ రెడ్డి తన సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.

**జేసీ ప్రభాకర్ రెడ్డి కౌంటర్..**

పెద్దారెడ్డి సవాల్ పై తాడిపత్రిలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. పెద్దారెడ్డి సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని, తాను కూడా ఓ సవాల్ విసురుతున్నానని ప్రకటించారు.

ఆ సవాల్ లో రెండు కీలక అంశాలు ఉన్నాయి

1. రూ.10 కోట్ల డిపాజిట్ సవాల్ : మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, నిజాయితీగా పోటీ చేద్దాం. దీనికి నిదర్శనంగా ఇద్దరం చెరో రూ.10 కోట్లు ఉడకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి వద్ద డిపాజిట్ చేద్దాం. ఒక్కో వార్డులో కనీసం 1080 మంది ఓటర్లు ఉన్నారని, ఒక్కో ఓటుకు రూ.2 వేలు చొప్పున పంచితేనే కోట్ల రూపాయలు అవుతుందని లెక్కలతో సహా వివరించారు. 10 రోజుల్లో తన సవాల్ పై సమాధానం చెప్పాలని డెడ్ లైన్ విధించారు.

2. బి యస్-3 లేఖల అస్త్రం : బియస్ -3 వాహనాల వ్యవహారంలో తనను జైలుకు పంపాలని అనంతపురం పోలీసులకు, హైదరాబాద్, కర్ణాటక హోంమంత్రులకు, ముఖ్యమంత్రులకు లేఖలు రాయలేదా అని పెద్దారెడ్డిని నిలదీశారు.

గతంలో యల్లనూరు మండల ప్రజలు తన కోసం వచ్చేవారని, ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. బుక్కాపురంలో తనకు ఆదరణ ఎక్కువని చెప్పుకుంటున్న పెద్దారెడ్డి కుమారుడు సాయిప్రతాప్ రెడ్డి ఇప్పుడు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు నమస్కారం చేయడమే ప్రజల్లో వచ్చిన మార్పుకు నిదర్శనమని అన్నారు.

**ఎన్నికల వేళ ఆసక్తికరంగా...**

మొత్తానికి తాడిపత్రిలో 48 వార్డుల మున్సిపల్ పోరుకు ముందే ఇద్దరు ఉద్ధండుల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో రాజకీయ వేడి రాజుకుంది. ఈ మాటల యుద్ధం ఎక్కడికి దారి తీస్తుందో, ప్రజలు ఎవరి సవాల్ ను స్వీకరిస్తారో వేచి చూడాలి.

## నాకాబందితో.... నేరాలు బంది..!!

**....ధర్మవరం పట్టణంలో విస్తృత నాకాబంది తనిఖీలు.**

**నేరాలు నియంత్రించడమే ఈ నాకాబంది ఉద్దేశం.**

**అడిషనల్ ఎస్పీ అంకిత సురానా.**

**14,బృందాలతో 14, ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు.**

**డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12 మందిపై కేసులు నమోదు.**

ధర్మవరం సెక్టెంబర్ 06, సీమ వార్త ;







జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో శనివారం అర్ధరాత్రి 12.30 నుంచి ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల వరకు ప్రత్యేక నాకాబంది కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పి అంకిత సురానా నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో డీఎస్పీ జగన్నాథ్ రాజు , సీఐలు, రెడ్డప్ప, జయనాయక్, ప్రభాకర్ , మహమ్మద్ అలీ, సునీత ,రామసుబ్బయ్య ,10,ఎస్సైలు ఇతర పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి స్వయంగా పట్టణంలోని 14,ప్రాంతాల్లో 14, ప్రత్యేక బృందాలతో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ప్రధాన రహదారులు, సరిహద్దు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద నాకాబంది పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖీల్లో వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన అనుమతి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్లను సీజ్ చేశారు.అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వారి వివరాలను ఆరా తీశారు. రాత్రి వేళల్లో అనవసరంగా సంచరించే వ్యక్తులు, అనుమానాస్పద వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నాకాబంది తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కూడా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 12 మందిపై కేసులు నమోదు చేశారు. 43 రికార్డులు లేని మూడు ఆటోలు పై కేసు నమోదు చేశారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై సంచరించకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఒకటవ రెండవ పోలీస్ స్టేషన్ల పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

## లినల్లమాడలో కృష్ణ కిషోర్ జన్మదిన వేడుకలు.

....హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు.



**నల్ల మాడ సెప్టెంబర్ 6** నల్లమాడ మండల కేంద్రమైన సత్యమ్మ సర్కిల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భర్త డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్యమ్మ దేవాలయంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో సత్యమ్మ తల్లికి పూజలు చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శ్రీమతి పల్లె ఉమా మేడం గారి ముద్దుల తనయుడు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి భర్త డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు సత్యమ్మ దేవత ఆలయంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేతగా విద్య రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని వారు ఆదర్శమని, వారు రాజకీయాల్లోకి వచ్చి పుట్టపర్తి ప్రజలకు మరిన్ని సేవల చేస్తారని ఆశిస్తున్నామని, వారి అడుగుజాడల్లో మేము నడుస్తామని, వారు ఎంతో అభిమానంతో పేరు పెట్టి పిలిచే మంచి గుణము వ్యక్తిని, కార్యకర్తల అండగా ఉండి ఆర్థిక సాయం అందజేసే వ్యక్తిని, కార్యకర్తల సమస్యలను పరిష్కరించే నాయకుడని, మా చిన్న బాస్ డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి గారికీ జన్మదిన శుభా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, వారు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారు నిండు నూరేళ్లు జీవించాలని, అలాగే వారూ వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని, వారిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, అరవింద్ బాబు, మైలే రామచంద్ర, డి భువనేశ్వర్ రెడ్డి, ఆర్కే టైలర్ రామకృష్ణ, ఎస్ నరసింహులు, ఎస్ కేశవరెడ్డి, కే లోకేష్, పి చంద్ర, డి హనుమంత రెడ్డి, అగ్గి రాముడు, ఓబుల పతి, జనార్ధన్ ,రెడ్డప్ప, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత అర్బన్ బ్యాంక్... ప్రజల ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర.

.....అనంతపురం అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభ ఘనంగా నిర్వహణ

.... బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం : చైర్మన్ డా॥ జె.ఎల్. మురళీధర్






**అనంతపురం సెప్టెంబర్ 6 సీమ వార్త.** అనంతపురం అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ డా॥ జె.ఎల్. మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ బ్యాంక్ 110 సంవత్సరాలుగా ప్రజల నమ్మకాన్ని చూరగొని విజయవంతంగా కొనసాగుతుండటం ఎంతో గర్వకారణమని అన్నారు. బ్యాంక్ అభివృద్ధిలో సభ్యులు, ఖాతాదారులు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు.ఖాతాదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు సభ్యుల సంక్షేమం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు విస్తరించడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతపురం అర్బన్ బ్యాంక్ ప్రజల ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, భవిష్యత్తులో కూడా మరింత ప్రగతి సాధించే దిశగా పాలకవర్గం, సిబ్బంది సమిష్టిగా పనిచేస్తారని చైర్మన్ గారు తెలిపారు.ఈ మహాజనసభలో బ్యాంక్ వైస్ చైర్మన్లు చింతల భాస్కర్ గారు, జంగంశెట్టి రామాంజినేయులు గారు డైరెక్టర్లు సుబ్రమణ్యం, కృష్ణ కుమార్, బావిగడ్డ రమణయ్య, గోల్డ్ భాష, మాగిశెట్టి చంద్ర శేఖర్, వెంకటాద్రి, రోళ్ల భాస్కర్, అనీల్ నాయుడు, పుళ్ళప్ప, గిరీష్, బి.ఓ.ఎం మెంబర్లు విజయ్ భాస్కర్, సునీల్ రాయల్, సందర్శ్ బ్యాంక్ సీఈఓ నవీన్, మేనేజర్లు ఖాజా, మేఘన, రాధ, హేమా, రాము, సతీష్, చంద్రశేఖర్ బ్యాంక్ సిబ్బంది మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంక్ వార్షిక నివేదిక, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## చీకట్లో మట్టి రవాణా... అడ్డుకున్న రైతులు.

.... టిప్పర్లు జెసిబి లతో అక్రమ రవాణాకు బరితెగించిన వైనం



**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త.** గోరంట్ల మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని మల్లెల గ్రామం వద్దగల చెరువులో ఆదివారం రాత్రి అక్రమంగా మట్టి తరలిస్తుండగా రైతులు స్వచ్ఛందంగా ఆ వాహనాలను అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గత కొన్ని రోజులుగా గ్రామ సమీపంలోని చెరువు నుంచి జెసిపి యంత్రాల సాయంతో టిప్పర్ల ద్వారా కేవలం రాత్రిపూట మాత్రమే అక్రమంగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అయితే మా వ్యవసాయ పొలాల్లో మా అనుమతులు లేకుండా ఆ వాహనాలు వెళుతున్నాడంతో పొలాలు వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించి ఇలాంటి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు. అయితే ఈ రవాణా వెనుక ఎవరున్నారనే విషయం విచారణలో తేలాల్సి ఉంది.

## అనుబంధానికి రక్షణ...రాఖీ రక్షణ దారం.

.... గోరంట్ల ఓం శాంతి భవన్లో... రాఖీ పండుగ వేడుకలు.




**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త.** రాఖీ పండుగ అంటే అనుబంధానికి నిర్వచనమని రాఖీ అంటే ఒక దారం కాదని అనుబంధానికి ఒక రక్షణ కవచమని హిందూపురం ఓంశాంతి భవన్ సెంటర్ నిర్వాహకురాలు సుగంధ సిస్టర్ పేర్కొన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని ఓం శాంతిభవన్లో స్థానిక సెంటర్ నిర్వాహకురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో రాఖీ పండుగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు విచ్చేసిన పట్టణ ప్రజలకు కార్యక్రమం ముఖ్య అతిథులు సుగంధ సిస్టర్, కమల సిస్టర్, ఉమాదేవి లు రాఖీలు కట్టి స్వీట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి సుఖంగా సిస్టం మాట్లాడుతూ రాఖీ పండగ యొక్క విశిష్టత వాటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బలరాం గుప్తా, నరసింహులు, నర్సరీ శ్రీనివాసులు, శివప్ప, చలపతి, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు కు విశేష స్పందన.



**పెనుకొండ సెప్టెంబర్ 6 సీమవార్త.** ఓటర్ల సవరణ ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా ఆదివారం నియోజకవర్గం లో నిర్వహించిన సర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.సెప్టెంబర్ 5,6తేదిలలో నిర్వహించిన కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనందకుమార్ పర్యవేక్షించారు.నియోజకవర్గం లో 1125 దరఖాస్తు లు వచ్చాయన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు 874 దరఖాస్తు లు, జాబితా లో పేర్లు తొలగింపు, అభ్యంతరాలకు 5 దరఖాస్తు లు, మార్పులు, సవరణ కు246 దరఖాస్తు లు వచ్చినట్లు తెలిపారు.ఎవైనా మార్పులు చేర్పులు వుంటే సెప్టెంబర్ 10లోపు సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలన్నారు.అలాగే సంబందిత వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఫయాజ్ బాషా



**తాడిపత్రి, సెప్టెంబర్ 6 సీమ వార్త:** తాడిపత్రి పట్టణంలోని బుజ్జయ్య కన్వెన్షన్ హాల్ మరియు ఏయస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా హాజరయ్యారు. అతని వెంట అయన కుమారుడు ఫిరాజ్ తో పాటు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

## కాలనీలో సమస్యలపై ఆరా - త్వరలో పరిష్కరిస్తామన్న రంగనాథ్ రెడ్డి



**తాడిపత్రి, సెప్టెంబర్ 6 సీమ వార్త:** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు 13వ వార్డు రాజ కాలనీ నందు వార్డు మాజీ కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని వీధి లైట్లు, అండర్ డ్రైనేజీ, మంచినీటి కుళాయిలు మరియు పెన్షన్ల సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జేసీ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.